అతిథిగా వచ్చిన
ఆవిదేశీ వనితని
ఆకర్షించిన
భారతీయ సంస్కృతి!

# నేస్తం

చలసాని
ఉషారాణి
కథ


''అన్నయ్యా! కేతీ, ఆండీ వస్తే వాళ్లకి ఏవి ప్రదేశాలు చూపాలో, మెనూ ఏమిటో ఆలోచించావా?'' అడిగింది వినయ.

మద్రాసులో పుట్టి పెరిగిన శరత్‌కి వెస్టర్న్ కల్చరంటే చాలా ఇష్టం. పట్నంలోని యూత్ల్ క్లబ్‌లన్నింటిలో చాలా యాక్టివ్ మెంబరు. ఫైనల్ ఇయర్ బి.ఏ చదువు ఆటపాటలకి పెద్ద ఆటంకంగా తోచలేదు. నాన్న, అమ్మ, డాక్టర్లుగా రెండు చేతులతో సంపాదించడంతో జల్సాలకి కావలసినంత డబ్బు. వినయకి మాత్రం నాలుగైదు ఏళ్లకి ఒకేసారి వెళ్లే కూచిపూడి అంటే చాలా ఇష్టం. అక్కడ రోడ్డుకి ఇరువైపులా ప్రవహించే పంటకాలవల గురించి, లాకుల గురించి, పచ్చని చేలగురించి, ప్రేమాభిమానాలన్నీ గుప్పించే పల్లెజనాన్ని గురించి గంటలు గంటలు మాట్లాడుతుంది. తమ పొలాన్ని కౌలుకిచ్చి ఆ వూరి మట్టిలోనే కలవాలని అక్కడే వుండిపోయిన అమ్మమ్మ తాతయ్యల గురించి కవిత్వమే చెపుతుంది. శరత్‌కి మాత్రం ఆ ఊరన్నా, ఆ ఊరి జనాలన్నా పరమ చిరాకు.

''ఏంటే నువ్వు? నా ప్రశ్నకి సమాధానం చెప్పవు?'' రెట్టించింది వినయ.

''అదే... ఆలోచిస్తున్నా. ఏరోజు తాజ్‌లో పార్టీ ఇవ్వాలి? చోలాలో ఎప్పుడు, అడయార్ గేట్ హోటల్లో ఎప్పుడు? ఇవి నేను చూసుకుంటా. మిగతావి నీవు చూసుకో ఏం?''

కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాముమీద యూత్ రోటరీ క్లబ్‌వారు పదిహేమమందిని ఆహ్వానించి వసతిగల వాళ్లకి ఇద్దరిద్దరి



చొప్పున కేటాయించారు. శరత్‌కి శేఠీ, ఆండీలని కేటాయించారు. 'ఇద్దరూ ఆడవాళ్లే అయితే బాగుండేది' అనుకున్నాడు శరత్.

“వాళ్లు మూడు వారాలు వుంటారన్నావుకదా! ఓ నాలుగురోజులు కూచిపూడి తీసుకువెళ్దామా”

“నీకు వయసు 18 అయినా మనమ

మాత్రం 8 ఏళ్లకంటే ఎదగలేదు విన్నీ''

''ఆ నీవు మాత్రం ఇరవైకే నలభై ఏళ్ల అనుభవం గడించావులే'' ఉడుక్కుంది విన య.

అప్పుడప్పుడు ఫ్రెండ్స్‌తో తాను పుచ్చుకునే హాట్ డ్రింక్స్ గురించి, తన గర్ల్‌ఫ్రెండ్స్ గురించి చురక అంటించుతోందని అర్థమయింది శరత్‌కి.

''నీవు ముందు ఇంటర్ పాస్ కాగలవో లేదో చూసుకో'' తెచ్చుకున్న కోపంతో అన్నాడు శరత్.

''నీవు పార్టీలంటూ ఫ్రెండ్స్‌ని, గెస్టులని ఇంటికి పిలుచుకువస్తుంటే నా చదువు కూచిపూడి కాలువలో కలిసిపోతుంది.''

''నిన్ను కెనడా తీసుకెళ్లినా కూచిపూడి గురించే మాట్లాడతావు విన్నీ. పోనీ శేషు మామయ్య కొడుకుని చేసుకుని కూచిపూడిలో సెటిల్ అయిపోరాదూ? చక్కగా 20 ఎకరాలు పండించుకుంటూ, పచ్చని చేలల్లో సాయంత్రాలు గడిపేస్తూ...''

''గడిపేయచ్చునుకో, కానీ నేను మెడిసిన్ చదివి వాళ్ల హాస్పిటల్ చేపట్టాలనికదా అమ్మానాన్నా కోరిక''

''ఏంటి విన్నీ, కోరిక అంటున్నావ్. ఏమిటది?'' డాక్టర్ వసంత అడుగుతూ లోపలికి వచ్చింది.

''అమ్మా! తొందరగా వచ్చావే! కారు వచ్చుడుకూడా కాలేదు'' అంది వినయ.

''కారు బయటే వుంది. నేను మరలా వెళ్లాలి. డాక్టర్స్ కాన్ఫరెన్స్ వుంది. మీ నాన్న అటునుండి అటే వెళ్లారు. నేను కాస్త స్నానంచేసి వెళదామని వచ్చా. ఆ ... రాత్రికి మేము హాస్పిటల్‌లో పడుకుంటాము. ఒక పేషంట్‌కు క్రిటికల్‌గా వుంది. శరత్! హాస్పిటల్‌నుండి ఏదైనా కాల్ వస్తే మేము వసైర్ దగ్గర రాణీపేటై హాలులో వుంటామని చెప్పు. అవసరమైతే ఫోనుచేయమను. అవునూ! సాయంత్రం కారు కావాలన్నావుకదా! ఎలా? డాడీ అంబాసిడర్ వేసుకెళ్లారు. నాకు మారుతీ కావాలి. పోనీలే కిషోర్ అంకుల్‌కి ఫోన్‌చేసి, ఆ కారులో వెళతాను. నీవు మారుతీ తీసుకెళ్లు. ఏమిటో రెండు కార్లున్నా ఇంకొకళ్ల కారుని అడగాల్సిందే. ఇద్దరు గెస్టులు వస్తారన్నావుకదా! లచ్చమ్మతో చెప్పి గెస్ట్ వింగ్ డస్టింగ్ చేయమను. విన్నీ! అయ్యర్‌తో మేమిద్దరం భోజనానికి వుండమని చెప్పు'' డాక్టర్ వసంత ఇవన్నీ మాట్లాడుతూనే తన పెదనాన్న కొడుకు లీడింగ్ డెంటిస్ట్ అయిన కిషోర్‌కి ఫోన్ చేసింది. తనకి కావలసిన పేపర్స్ అన్నీ ఫైల్‌లోంచి తీసి బాగ్‌లో పెట్టింది. డ్రస్సు తీసుకుంది. సిస్టమేటిక్‌గా ఒక పని తరువాత ఒకటి చేసి బాత్‌రూమ్‌కి వెళ్లింది.

''ప్చ్, నాకు డాక్టర్‌నవ్వాలని లేదన్నయ్యా!'' అంది వినయ.

''వాళ్లు అంత బిజీగా వుండబట్టే మనకి ఇన్ని లగ్జరీలు'' అన్నాడు శరత్.

వినయ్‌కి అమ్మానాన్నతో కూర్చుని కబుర్లు చెప్పుకోవాలని కోరిక. ప్రాక్టీసు పెట్టిన కొత్త, మిగతా డాక్టర్స్‌తో పోటీ, వీటివలన వసంత తన ఇద్దరి పిల్లల పెంపకం అత్తగారికి అప్పగించింది. నాయనమ్మ రెండేళ్ల క్రితం పోయినప్పటినుండి వినయకి దిగులుగా, ఏదో లోటుగా అనిపిస్తోంది.

స్నానం చేసి డ్రస్ అయి వచ్చిన వసంత పిల్లలిద్దరూ ఏదో లిస్టు తయారుచేయడం

చూసింది.

"గెస్ట్‌లకి చూపించాల్సిన ప్రదేశాల లిస్టు మమ్మీ" అన్నాడు శరత్.

"చూడమ్మా! అష్టలక్ష్మి గుడి, కపాలేశ్వరస్వామి గుడి లిస్టులో రాయమంటే రాయడంలేదు" అమ్మతో చెప్పింది వినయ.

"పోనీ రాయరాదూ, వాళ్లకి ఇంట్రస్టు లేకపోతే అప్పుడే కొట్టేయవచ్చు" తేల్చేసింది వసంత.

"ఆ — అలాగే మహాబలేశ్వరం, కంచి కూడా రాయి" అంది వినయ.

"మహాబలేశ్వర్ ఓకే. అందులో సిల్వర్ సాండ్స్ రెస్టారెంట్ బాగుంటుంది. కానీ కంచీ..." ఆలోచనలో పడ్డాడు శరత్.

ఇంతలో బైట కారు ఆగిన చప్పుడు వినపడింది.

"ఆ... శరత్ ఇవిగో కీస్, మారుతీ లోపల పెట్టు. మీ గెస్టులని రేపు కలుసుకుంటాము. బై... వినయా"

మమ్మీతోబాటు శరత్ బైటికి వెళ్లాడు.

"హలో అంకుల్, స్మిత ఏం చేస్తోంది?"

"అమెరికానుండి వచ్చే గెస్టులను తనకీ ఇద్దరిని కేటాయించారటకదా! తమా, మీ అంటే అరేంజ్‌మెంట్స్ చూస్తున్నారు. వాట్ అబౌట్ యూ?" వసంత కారు ఎక్కగానే "బైబై" అని కారు పోనిచ్చాడు కిషోర్.

ప్రశ్నవేసి, దానికి సమాధానం వినే తీరికలేని తల్లి, తండ్రి, మామని చూచి వారి ప్రాక్టీస్‌కి ఆనందించాలో, బాధపడాలో తెలియక నిట్టూర్చింది వినయ కిటికీలోనుంచి చూస్తూ.

◇ ◆ ◇

ఎయిర్‌పోర్టుకి వినయ, శరత్, ఇద్దరూ వెళ్లారు. గులాబీల దండ కొనబోతూ వుంటే వినయ మల్లె దండ అడిగింది. లేవని అంటే గులాబీలువద్దని మల్లెల చెండు తీసుకున్నది. మీనంబాకంలో తమిళ ఈలం వాళ్లు బాంబు పేల్చినప్పటినుండి విజిటర్స్ నందరిని లోపలికి రానివ్వడంలేదు. అందుక

## పిల్లలు

"వలానా మజాలకు గతవారం ముగ్గురు పిల్లలు పుట్టారు. ఇప్పుడు ఇద్దరు" చెప్పాడు గోవింద్.

"అలా ఎక్కడా జరగదు" అన్నాడుశర్మ.

"ముగ్గురిలో ఒక బిడ్డపోతే మిగిలేది కవలలేగా?"

— కె.వి.మధుసూదనరావు (కాకినాడ)



ని కార్ పార్కింగ్ దగ్గర లానులో ఆర్గనైజరు , హోస్టులందరిని పిలిచి, వాళ్ల రిసీవ్ చేసుకోవలసిన గెస్టుల ఫోటోలను వారి చేతుల్లో పెట్టి, "మరలా రేపు సాయంత్రం ఆరు గంటలకు అందరం కలుద్దాం" అని చెప్పాడు.

"హాయ్ శర్, హాయ్ విన్నీ" స్మిత వచ్చింది. శరత్‌ని స్మిత 'శర్' అంటుంది. 'సర్' అనే బిరుదు వచ్చినంత ఫీలవుతుంటాడు శరత్.

"హాయ్ సిమ్మూ' అన్నాడు శరత్, స్మిత బైల్స్ డ్రస్సువంక మెచ్చుకోలుగా చూస్తూ.

"బాగున్నావా వదినా" వినయ అడిగింది.

"వదినా గిదినా అంటే ఊరుకోను. సిమ్మూ అను లేదా స్మిత అను ఓకే!" ఏంటీ అందరూ రోజ్ గార్లండ్స్ తెస్తే నీవు నాలుగు మూరల మల్లెపూలు తెచ్చావ్? సేవింగ్ మనీ?" అంది స్మిత.

"వారికి రోజాపూలు కోకొల్లలు. మల్లెలు దొరకవుగా అందుకని అవి తెచ్చా" అంది వినయ.

విమానం వస్తున్న అనౌన్స్‌మెంట్ విని అందరూ గుమ్మంవైపు కదిలారు చేతుల్లోని ఫోటోలు చూసుకుంటూ. చేసుకున్న టక్‌ని సరిచూసుకున్నాడు శరత్. బాబ్డ్ హెయిర్ మరొకసారి బ్రష్ చేసుకుంది స్మిత. కృష్ణసేట్ కారులోంచి కోటు తెచ్చుకుంటున్నాడు. మున్నిలాల్ నోరు స్ప్రే చేసుకుంటున్నాడు. గౌతమి గుప్తా లిప్‌స్టిక్ మరొక కోటింగ్ వేసుకుంటోంది. అందరినీ గమనిస్తూ నిల్చుంది వినయ. పిల్లందరూ చేసుకున్న మెరుగులన్నీ మరుగుపడేంత టైం పట్టింది గెస్టులు కస్టమ్స్ క్లియర్ అయి వచ్చేటప్పటికి.

వచ్చిన పదిహేనుమందిలో ఎనిమిదిమంది ఆడవాళ్లు, ఏడుగురు మగవారు. ఆ ఏడుగురిలో ఒకరు పెద్దాయన. బహుశా ఆర్గనైజర్ కావచ్చు. అమ్మాయిలంతా ముందే అనుకున్నట్లుగా ఆరుమంది చీరల్లో, మరో ఇద్దరు పంజాబీ దుస్తుల్లో వచ్చారు. వారిని చూసి హోస్టులు విస్తుపోయారు.

వారిలో పెద్దాయన నవ్వుతూ ముందుకు వచ్చాడు.

"అయామ్ స్టీల్, నోవా స్టీల్, మా గర్ల్ స్టూడెంట్స్ ఇండియన్ డ్రస్సు అమెరికాలో కొన్నారు. పాపం బాయిస్‌కి మాత్రం ఇండియన్ మెన్స్‌వేర్ దొరకలేదు" అంటూ వచ్చినవాళ్లని పరిశీలనగా చూసి విస్తుపోవడం ఆయన వంతు అయింది. ఒక్కరూ పంచలో కనిపించలేదు.

కేతీ ఆకుపచ్చ కాశ్మీరు సిల్కు చీర కట్టింది. దాన్ని దాదాపు స్కర్టంత పైకి పుచ్చుకుని నడుస్తోంది. ఆండీ జీన్స్, టీ షర్టులోవున్నాడు. కేతీ బంగారు జుట్టుతో జడ అల్లాలని చేసిన ప్రయత్నం విఫలమై జుట్టు పాయలుపాయలుగా బైటికి వచ్చింది. అందరూ నుదుట బొట్టుపెట్టుకుని చీరలు కట్టుకుని చాలా చూడముచ్చటగా వున్నారు.

"హాయ్ ! అయామ్ శరత్ కాల్ మి శర్, ఆమె నా సిస్టర్ వినయ" ఇంగ్లీషులోనే జరిగింది సంభాషణంతా.

"నా పేరు కేతీ, నా క్లాస్‌మేట్ ఆండీ" పరస్పర పరిచయాలయ్యాక ఆర్గనైజర్‌తో సెలవు తీసుకుని మారుతీ ఎక్కారు.

ఇంటికి చేరిన తరువాత వారి రూములు చూపించి, వారు ఏమీ తినమని చెప్పిన తరువాత "స్నానం చేసి రిలాక్స్ కండి, రేపు ప్రొద్దున మాట్లాడుకుందాం" అంటూ వచ్చేశారు వినయ్, శరత్.

◇ ◆ ◇

వినయ్ ప్రొద్దున్నే తలస్నానం చేసి ఆరోజు శుక్రవారం కావడంతో పూజ చేస్తోంది. కేతీ, ఆండీ స్నానంచేసి రెడీ అయి పూజగది బయట నిలబడి "మేము లోపలికి రావచ్చా" అని అడిగారు.

వారి కాలికున్న స్లిప్పర్సు చూసి "వాటిని అక్కడే వదిలి లోపలికి రండి" అంది నవ్వుతూ వినయ.

పూజ జరుగుతున్నంతసేపూ "ఇది ఎందుకు? దీని విశిష్టత ఏమిటి" అని కేతీ, ఆండీ అడుగుతూనే వున్నారు. చాలా ఓపిగ్గా వినయ అన్నిటికీ సమాధానం చెప్పింది. 'జయలక్ష్మి జయనారాయణులకు మంగళం' అని పాడుతూ మంగళహారతి ఇచ్చింది వినయ. నాయనమ్మ 15 ఏళ్ల సహజీవనం చాలా చాలా నేర్పింది వినయకి.

లచ్చమ్మని పిలిచి శరత్‌ని లేపమని చెప్పింది వినయ.

"హాయ్! గుడ్‌మార్నింగ్!" కళ్లు నులుముకుంటూ వచ్చాడు శరత్.

"మీరు పూజ చేయరా?" కేతీ అడిగింది వినయ ఇచ్చే తీర్థం తీసుకుంటూ.

"మీరు తీర్థం తీసుకోరేం?" అడిగాడు ఆండీ.

వినయ వారికి తీర్థం చేతిలోకి ఎలా తీసుకోవాలో నేర్పింది.


"దీని ప్రయోజనమేమిటి?" ఆండీ అడిగాడు.

"ఇందులో తులసి ఆకులు వేస్తాము. వాటికి మెడిసినల్ వాల్యూస్ ఎక్కువ" అంది వినయ.

"బొట్టు?" కేతీ అడిగింది.

"అందానికి" వెంటనే చెప్పాడు శరత్. మొదటి ప్రశ్నకి సమాధానం చెప్పలేకపోయి

## మత్తుపానీయాల హాని!



మత్తుపానీయాలు తాగి డ్రైవ్ చేయడంవలన ఎన్నో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని తెల్సినా... ఈ విషయాన్ని ఎవరూ సీరియస్‌గా తీసుకోకపోవడం మన దురదృష్టం! ఇలాంటి ప్రమాదాలు మన దేశంలోనే కాదు — ప్రపంచమంతా జరుగుతున్నాయి! ఈ విషయంలో అంతర్జాతీయంగా ఈ మధ్యనే ఓ సర్వే నిర్వహించినట్లు బ్రిటిష్ శాస్త్రవేత్తలు బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురించారు! అంతేకాదు! పదకొండు దేశాలలో జరిగిన తొమ్మిదివేల నేరాల్నికూడా పరిశీలించి అందులో 70 శాతం మత్తుపానీయాల ప్రభావంలో జరిగినట్లుగానే వారు అంటున్నారు! ఒకవేళ మన రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యనిషేధాన్ని ప్రభుత్వం అమలుచేయగలిగితే ఇలాంటి ఎన్నో ప్రమాదాల్ని, నేరాల్ని అరికట్టవచ్చు! ఊహిస్తేనే ఎంతో ఆనందంగా వుంటుంది ఆ మంచిరోజు!! — జూపిటర్

నా రెండో ప్రశ్నకి చెప్పగలిగానన్న ఆనందం కనిపించింది.

"అంతేనా? అది మన నుదుటి మీదగా పోయే అతి సున్నితమైన, అతిముఖ్యమైన నరానికి రక్షణకూడా" నవ్వుతూ అంది వినయ.

"నీకు చాలా విషయాలు తెలుసునే విన్నీ!" ఆశ్చర్యపోయాడు శరత్

అయ్యర్ కాఫీ, టిఫెన్ తెచ్చి టేబుల్ మీద పెట్టి పిలిచాడు. కాఫీ కప్పు అందుకోబోతున్న శరత్‌వంక ఆశ్చర్యంగా చూసింది కేతీ.

"బెడ్ కాఫీవా? ఇండియన్స్ ముఖం కడుక్కోకుండా ఏమీ తాగరనీ, స్నానం చేయకుండా భోంచేయరని విన్నానే" అడిగింది కేతీ.

"సారీ, ఇప్పుడే వస్తాను" వెళ్లబోయాడు శరత్ ఎర్రబడ్డ ముఖంతో.

"ఒక్క నిమిషం" ఆంటీ ఆపాదు. "మనం ఈరోజు పంచలు కట్టుకుందామా?"

"నేను కడతాను" అన్నాడు అయ్యర్.

"నాకు వద్దు" అని చెప్పాలనిపించింది శరత్‌కి. కానీ ఆంటీని నిరాశపరచకూడదని ఊరుకున్నాడు.

ఇంటికి వచ్చిన శేఖర్, వసంత గెస్టులను పలకరించి, పంచెలు చూసి ఆశ్చర్యపోయారు. అమ్మమ్మ, తాతగారు శరత్ పదకొండవ ఏట పంచలిస్తాం అంటే శరత్ ససేమిరా అన్నాడు.

"అమ్మమ్మ, తాతగారు ఇప్పుడు నిన్ను చూస్తే సంతోషిస్తారు" అంది వసంత.

"పోలరాయిడ్ కెమెరాతో ఫొటో తీయి' ' అన్నాడు శేఖర్.

"ఎందుకు నాన్నగారూ ఈ వీకెండ్‌కి కూచిపూడి వెళ్తున్నాంగా. అక్కడ రెండు రోజులు వుంటాం. అన్నయ్య అక్కడ ఒకసారి కట్టుకుంటాడులే" అంది వినయ.

"కూచిపూడా! మాకు కుదరదు. మీరు వెళ్లండి. హాస్పిటల్‌కి కొత్త ఎక్విప్‌మెంట్ వచ్చింది. దాని సంగతి చూడాలి. మీరు ఎంజాయ్ చేయండి" గెస్టులని విష్‌చేసి వెళ్లిపోయారు వసంత, శేఖర్.

"ఆ వూర్లో వీళ్లు వుండలేరు. వద్దు" అన్నాడు శరత్.

"అది పల్లెటూరైతే తప్పక వెళ్దాం. అసలు సంస్కృతికి పల్లెలే అద్దం" అంది కేతీ.

ఏమేమి చేయడం ఇష్టం లేదో అవన్నీ చేయవలసి వచ్చింది శరత్‌కి. అసలు ఈ ప్రోగ్రాము ఎప్పుడు ముగిసిపోతుందా అని విసుగుకూడా వచ్చింది. తాజ్, చోలా, అడయార్ గేట్‌వంటి హోటల్స్‌కి బదులు గుడులు, గోపురాలు తిరగాల్సి వచ్చింది.

ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములో వచ్చే స్టూడెంట్స్ సెక్స్‌విషయంలో చాలా ఫ్రీగా వుంటారనీ ఎంజాయ్ చేయవచ్చనీ అనుకున్నాడు శరత్. కానీ కేతీ ఇంతవరకు అసలు వంటిమీద చేయివేసే అవకాశం ఇవ్వకుండా చాలా దూరంగా వుంచుతోంది. కానీ చాలా చేరువగా మసలుతూ తనకు తెలియని విషయాలని 'తెలియునా?' అని విస్మయంతో తన నీలికళ్లు పెద్దవిచేసి సవాలుచేస్తున్నట్లు అడుగుతుంది. మరుసటిరోజు తాను వినయనో, స్మితవాళ్లమ్మ కమల ఆంటీనో లేక మరెవరినో అడిగి తెలుసుకుని కేతీకి చెపితే "ఓ దట్స్‌గుడ్!" అని మెచ్చుకోలుగా

, గౌరవంగా, ప్రేమగా చూస్తుంది. ఆండీ ఎక్కువ భారతీయ సంస్కృతి తెలిపే పుస్తకాలకై అడిగేవాడు పుస్తకాల షాపులకి వెళ్ళి. వాటిలో కొన్ని అర్థంకాకపోతే శరత్‌ని అడిగేవాడు.

ఒకరోజు స్మితని అడిగాడు శరత్, "ఏమ్మా మీ లోలో, కెంట్ ఎలా వున్నారు?"

"ఊ... మీ కేతీ, ఆండీలలానే" చేతులు పైకెత్తి భుజాలు ఎగరేసి చెప్పింది స్మిత.

మొదటిరోజే ఆండీ చెప్పాడు "మాకు నాన్‌వెజ్ వద్దు. ఇక్కడి కూరగాయలతో చేసిన వెరైటీస్ రుచిచూస్తాము"

రోజూ చికెన్, మటన్ తప్పనిసరై వండి విసిగిన అయ్యర్ కూరగాయలతో తన పాకశాస్త్ర ప్రావీణ్యత చూపించసాగాడు. హాస్పిటల్‌లో చాలావరకు బిస్కట్స్‌తోనో, బ్రెడ్ స్లైజెస్‌తోనో లంచ్ ముగించే శేఖర్ వసంత్‌లుకూడా రోజూ ఇంటికి రావడం మొదలుపెట్టారు.

సాయంత్రాలు వినయ చేత పాటలు పాడించేవారు కేతీ, ఆండీ. "బాగానే పాడుతున్నావ్ విన్నీ" మెచ్చుకున్నాడు శరత్. "ఎక్కడ నేర్చుకున్నావు?"

"నాయనమ్మ సాంగత్యం, టి.వి, రేడియోల ప్రభావము" అంది వినయ.

"వాణీమహల్‌లో కర్నాటక సంగీతం నేర్పుతున్నారట. అందులో చేర్పించమని మమ్మీతో చెబుతా" అన్నాడు శరత్. వెస్టర్న్ సంగీత హోరు తప్ప మరొకటి చెవికి ఎక్కించుకోని శరత్ నోటినుండి ఈ మాటలు వింటుంటే వినయ్‌కి చెప్పలేనంత ఆనందంగా వుంది.

కేతీ, ఆండీల మూడువారాలూ మూడు రోజులలాగా గడిచిపోయాయి. దాదాపు పదిహేనుమంది గెస్టులూ భారతదేశం విడిచి వెళ్లడానికి చాలా బాధపడ్డారు. ఎయిర్‌పోర్టులో వారు కనుమరుగయ్యేదాకా వుండి, వెనుదిరిగారు శరత్, వినయ.



''గుడ్ గెట్ రిడెన్స్'' హాయిగా అంది స్మిత.

''మా ఇంట్లో దిగిన సోఫీకూడా ఇండియా కల్చరు, ఇండియా హెరిటేజ్ అంటూ నా బుర్ర తినేసింది'' అన్నాడు కృష్ణాసేట్.

''ఫ్రెండ్, వాళ్ల మాటల్లో నిజమున్నదనిపింమతోంది. భారతీయ సంస్కృతి నిజంగానే గొప్పదేమో. మనం తెలుసుకోవలసినది చాలా వున్నదని నాకిప్పుడు తెలిసింది'' అన్నాడు శరత్.

విమానం ఇంజను రైజు చేసిన శబ్దం, పైకి లేస్తున్న శబ్దం వినిపించింది. శరత్ మాటలువినగానే విమానంలా తానూ ఎగరాలనిపించింది వినయ్ కి. కేతీ వెళ్లేటప్పుడు తన చేతిలో వుంచిన ఉత్తరం కారులో కూర్చుని చదువుకుంది.

ప్రియమైన వినయకి,

గత ఆరేళ్లుగా పెన్ ఫ్రెండ్ నైన నేను మీ ఇంటికి ఎక్స్ఛేంజ్ గెస్టుగా రావడం చాలా యాదృచ్ఛికమైనా చాలా సంతోషం కలిగించిన విషయం.కానీ నీ కోరిక ప్రకారం మన పెన్ ఫ్రెండ్ షిప్ ని ఎవరికీ తెలియపరచలేదు. అలాగే నీ అభ్యర్థనమేరకు భారతీయత అంటే క్రేజ్ ఉన్నట్లు నేను ప్రవర్తించడమే కాక, నా ఫ్రెండ్స్ నికూడా అభ్యర్థించాను. అందుకే మేము ఇండియాలో దిగడమే చీరల్లో దిగాము. కానీ నీకో నిజం చెప్పనా? నటించడం మొదలుపెట్టిన నాలుగు రోజుల్లోనే భారతీయతపట్ల నిజంగానే ఆకర్షితులమయ్యాము. న్యూయార్క్ వెళ్లగానే అందరం మా కమిటీకి భారతదేశ సంస్కృతి గురించి నివేదిక ఇవ్వాలి. మేము ఇప్పుడు తేలికగా యాభై పేజీల రిపోర్టు ఇవ్వగలిగిన స్థితిలో వున్నాము. నీ కోరిక తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపావు. కానీ నిజానికి మేమే నీకు రుణపడి వున్నాము. — నీ పెన్ ఫ్రెండ్, కేతీ.

అందరికీ వీడ్కోలు చెప్పి కారు ఎక్కుతున్న శరత్, వినయ ఏదో కాగితం చించి, ముక్కలు బయటపడేస్తుంటే ''ఏమిటదీ?'' అని అడిగాడు.

''ఏదో పాంప్లెట్'' అంది వినయ దూరంగా కనుమరుగవుతున్న విమానంవైపు కృతజ్ఞతగా చూస్తూ.

◇ ◆ ◇

